**ఫొటో ఓటర్ల జాబితా, ఓటరు ఫొటో గుర్తింపుకార్డు కోసం**
**ఫొటోగ్రాఫ్ ఐచ్ఛిక సమర్పణకోసం అభ్యర్ధన చేసే లేఖ**

........................................................ **గారికి**

........................................................

........................................................

ప్రియ ఓటరు మహాశయా,

ఓటరుగా మీరు మాతో రిజిస్టరు అయినారు. ................ తేదీన అంతిమంగా ప్రచురితమైన ఓటర్ల జాబితాలో మీ పేరు కనిపిస్తుంది. వివరాలను దీనికి జతపరిచిన ఫారం నెం. ఇసిఐ - ఇపిఐసి - 001బిలో సూచించడమయింది.

ఎన్నికల జాబితాను ఇటీవలే సవరించడమయింది. దీనిలో, ఇతర వివరాలతోపాటు, ఓటరు ఫొటోను కూడా చేర్చడమయింది. అయితే మీ ఫొటో ఓటర్ల జాబితాలో ముద్రించబడలేదు లేదా లభ్యంగావున్న ఫొటో పాతదిగా వుండి, ఫొటో ఓటర్ల జాబితాలో చేర్చేందుకోసం తగినంత మంచి నాణ్యత కలదిగా లేదు. దీనితోపాటు మీకు పంపిన ఫారం నెం. ఇసిఐ - ఇపిఐసి - 001బిలో మీ స్వంత ఖర్చుతో ఇటీవలి కలర్ పాస్‌పోర్ట్ సైజు ఫొటోగ్రాఫ్‌లు రెండు ప్రతులను సమర్పించేందుకు మీరు ఆప్షన్ కలిగివున్నారు. పైన పేర్కొన్న ఫారంను ఓటర్ల జాబితాలో మీఫొటోగ్రాఫ్‌ను ముద్రించేందుకోసం ఉపయోగించాలి. మీరు ఓటరు ఫొటో గుర్తింపుకార్డు (ఓటరు గుర్తింపు కార్డు) కలిగివున్న పక్షంలో, దాని ఫొటో కాపీని ఈ లేఖతో జతపరచవలసిందిగా మిమ్మల్ని కోరడమయింది. ఫొటో ఓటర్ల జాబితా, ఇపిఐసిలో ముద్రితమైన మీ ఫొటోకు సమానంగా, తాజా ఫొటోగ్రాఫ్‌తో ఒకకొత్త ఇపిఐసిని కూడా జారీచేయడమవుతుంది. అయితే, కొత్త ఇపిఐసిని జారీచేసే సమయంలో పాత ఇపిఐసిని వెనుకకు తీసేసుకోవడమవుతుంది.

**లేదా**

మా రికార్డు ప్రకారం, మీకు ఓటరు ఫొటో గుర్తింపుకార్డు (ఇపిఐసి)ని ఇంకా జారీచేయలేదు. ఇపిఐసిని త్వరగా పొందాలని మీరు కోరుతున్నట్లయితే, దీనితో పంపిన ఫారం నెం. ఇసిఐ - ఇపిఐసి - 001బిలో మీ స్వంత ఖర్చుతో ఇటీవలి కలర్డ్ పాస్‌పోర్టు సైజు ఫొటోగ్రాఫ్‌లను రెండింటిని సమర్పించేందుకు మీకు ఆప్షన్ వుంది. ఇది ఏమీ తప్పనిసరి కాదు. అయితే, మీరు ఫొటోగ్రాఫ్‌లు పంపించినట్లయితే, ఫొటో తీసుకొనే కార్యక్రమానికి హాజరయ్యే లాంఛనాల నుండి మీరు తప్పించుకోవచ్చును.

ఫారం నెం. ఇసిఐ - ఇపిఐసి - 001బి పై రెండు ఫొటోగ్రాఫ్‌లు అతికించి, దానిని త్వరగా, (సిఇఓ / డిఇఓ / ఇఆర్ఓ నిర్దేశించిన కాలంలోపల) ............. లోపల వ్యక్తిగతంగా పోస్టుచేయడం ద్వారా ఈ దిగువన ఇచ్చిన చిరునామాలో గల ఓటరు రిజిస్ట్రేషను అధికారికి చేరే విధంగా దయచేసి సమర్పించండి లేదా ఈ క్రింద ఇచ్చిన చిరునామాలో డిజిగ్నేటెడ్ ఫొటోగ్రఫీ లొకేషన్ (డిపిఎల్) వద్ద సమర్పించండి. ఫొటోగ్రాఫ్ ప్రామాణీకత కోసం, ఏదైనా పాత ఇపిఐసిని స్వయంగా ధృవీకరించిన ఫొటోకాపీని లేదా (ఈ క్రింద పేర్కొన్నట్లుగా / దీని వెనుక పేర్కొన్నట్లుగా) గుర్తింపు డాక్యుమెంటు కలిగివున్న ఇతర నిర్దిష్ట ఫొటోను జతపరచడం కూడా దయచేసి గుర్తుంచుకోండి. మీ పుట్టిన తేదీ మద్దతుగా చెల్లుబాటు అయ్యే డాక్యుమెంటు స్వయంధృవీకృత ఫొటోకాపీని కూడా జత చేయవలసిందిగా కోరడమయింది. (మీ వయస్సు లేదా ఫొటో మద్దతుగా డాక్యుమెంటు స్వయం ధృవీకృత కాపీని మీరు సమర్పించే పక్షంలో, అపుడు, దీనికి జతపరిచిన ఫారంను సమర్పించే సమయంలో అసలు డాక్యుమెంటును చూపించండి).

విశ్వసనీయ,

స్థలం:
తేదీ:

ఓటరు రిజిస్ట్రేషను అధికారి
పిన్ నెంబరుతో సహా పూర్తి పోస్టలు చిరునామా

జతపరిచినది: ఫారం నెం.ఇసిఐ-ఇపిఐసి-001బి